The Largest Circulated Telugu Illustrated Monthly
సచిత్ర మాసపత్రిక
స్వాతి

# జూన్ 2010 సంచిక విశేషాలు

## స్పెషల్ ఫీచర్స్

- **ఐదు దైవారాధన మొక్కలు :** వృక్ష ఆరాధన అనాదిగా హిందువుల ఆచారసంస్కృతుల్లో అంతర్భాగంగా ఉంది. ముఖ్యంగా రావి-తులసి-మామిడి-వేప-బిల్వ వృక్షాలు దైవాలకు ఎంతో ప్రీతిపాత్రమైనవి. ఈ ఐదు దైవారాధన మొక్కల విశేషాలేమిటో తెలుసుకోండి.
- **ఎన్ని నట్స్ తినాలి :** సంపూర్ణ ఆరోగ్యపరిరక్షణకై ప్రకృతి అనేక వరాలిచ్చింది. వాటిలో ఒకటి నట్స్. వీటిని తినడం వల్ల కొవ్వు పెరుగుతుందని చాలామంది అనుకుంటారుగాని, అది నిజం కాదు. అయితే రోజుకు ఎంత మోతాదు అవసరమో అంతే తినడం మంచిది.
- **అభినవ తాన్‌సేన్ :** సితార్ అంటే రవిశంకర్- రవిశంకర్ అంటే సితార్ . ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది శ్రోతల్ని తన సితార్ వాదనంతో మంత్రముగ్ధుల్ని చేసిన మహావిద్వాంసుడు పండిట్ రవిశంకర్. 90వ పడిలోనూ ఆయనలో ఉత్సాహం ఉరకలేస్తోంది. ఆ అభినవ తాన్‌సేన్ జీవితవిశేషాల సమాహారం.
- **బాలీవుడ్ విలేజ్ :** ముంబయికి 285 కి.మీ. దూరంలో ఉన్న చిన్నగ్రామం 'వాయ్' బాలీవుడ్‌కు హాట్ స్పాట్‌గా విరాజిల్లుతోంది. అక్కడ ఏడాది పొడవునా సినిమా షూటింగ్‌లు జరుగుతూంటాయి. గ్రామస్తులంతా అక్కడ చిత్రీకరించే వివిధ భాషాచిత్రాలతో ఏదో విధమైన సంబంధాలను కలిగివుంటారు.వంద పైచిలుకు దేవాలయాలు కూడా ఉన్న ఈ బాలీవుడ్ విలేజ్ విశేషాలేమిటో తెలుసుకుతీరాల్సిందే.
- **దేహాలయానికి నైవేద్యాలు :** ప్రకృతి ప్రసాదించిన సంపదలు మానవ మేధకు అందని అద్భుతాలు. ఔషధ శక్తులు, పోషక విలువలు పుష్కలంగా ఉన్న పండ్లు, కూరగాయలు మానవాళికి ప్రకృతి అనుగ్రహించిన అమూల్యమైన వరాలు. దేహాలయానికి నైవేద్యాలుగా వాటిని సంభావించవచ్చు.
- **భోజనం తర్వాత... :** భోజనం పూర్తిచేసిన కొద్దిసేపటికే ఏదైనా ఇబ్బంది కలిగిందంటే తీసుకున్న ఆహార పదార్థాలలో ఏదో లోపం జరిగిందని అనుకుంటాం. మనం తినే ఆహారంలోని రకాలు, పరిమాణం, ప్రమాణం ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపుతాయనడంలో సందేహంలేదు. అయితే కొన్ని భోజనానంతర అలవాట్లు హాని చేస్తాయి. అవేమిటో తెలుసుకోండి.

## కథలు

- ఆద్యంతమూ వాస్తవికతకు దర్పణం పట్టే ఇతివృత్తాలతో మనసును కదిలించే మనసైన కథలు.

# శీర్షికలు

- **పాతకెరటాలు :** సాహితీ కళామతల్లికి అలంకరించిన బంగారు కిరీటాలు అవి. వివిధ భాషా విజ్ఞాన వీచికలు స్వాతి పాఠకులను ప్రతి నెలా అలరించే ఈ నవలా కుసుమాలు. ఉత్తమోత్తమమైన ప్రపంచ సాహిత్యాన్నంతా మన అరచేతుల్లో ఉంచుతున్న సౌగంధమాలికలవి.'పాతకెరటాలు' చదివితే ప్రపంచ సాహిత్యాన్నంతా ఔపోసన పట్టినట్లే.
- **పురాణవిజ్ఞానం :** రామాయణ,భారత,భాగవత గ్రంథాలతో పాటు అనునిత్యం మనం చేసే పూజాదికాలతో సహా ఎన్నో సందేహాలు మనల్ని తొలుస్తూ ఉంటాయి. మరి వాటికి సమాధానాలు కావాలి. ఆ సందేహాలను తీర్చుకోవాలి. తెలియనివి తెలుసుకోవాలి. తెలుసుకొని ఆచరించాలి. అందుకే 'పురాణవిజ్ఞానం'.
- **గంటల పంచాంగం :** నెలలో ఎన్ని రోజులున్నాయో అన్ని రోజుల్లోనూ తిథి, వారం, వర్జ్యం, నక్షత్రం, రాహుకాలంతో పాటు ఆయా రోజులలో ఎప్పటినుండి ఎప్పటివరకు మంచి సమయమో చెప్పే 'గంటల పంచాంగం'.
- **ఈ నెల విడుదలలు :** ప్రతి నెలా కొత్తగా మార్కెట్లో విడుదలయ్యే కథా సంపుటాలు, కవితా సంపుటాలు, నవలా సంపుటాలు గురించిన సమగ్రమైన సమాచారం.
- **ఆధునిక మహర్షి శ్రీశ్రీ రవిశంకర్ :** ఆధ్యాత్మికాన్ని ఆధునికంగా, అధునాతనంగా నేటి కాలమాన పరిస్థితులకు తగినట్లుగా అన్వయించి చెబుతూ, లక్షలాదిమంది సందేహాలను తీరుస్తూ స్ట్రెస్, టెన్షన్‌లనుండి బయటపడేసి రిలాక్సేషనిస్తున్న ఆధ్యాత్మిక గురువు 'ఆధునిక మహర్షి శ్రీశ్రీ రవిశంకర్'.
- **సాహితీ సదస్సులు :** ఊరూ వాడా జరిగే సాహితీ సభలు, సమావేశాలే కాదు, జాతీయ అంతర్జాతీయస్థాయిలో జరిగే సాహితీ వేదికలు, సాహితీ సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాల గురించి తెలియజేసే ఓ ఫోటో సెషన్.
- **మాసఫలం :** ఈ నెల మీ తారాబలం, గ్రహబలం వివరిస్తూ, ఈ నెలలోని మీ ఆర్థికస్థితిగతులు ఎలా ఉంటాయో తెలియజేస్తూ, ఏవి చేయాలో, ఏవి చేయకూడదో, ఎప్పుడు చేయాలో, ఎలా చేయాలో ఈ నెలలో మీరు ఎలా మెలగాలో, ఎవరిని మీరు ఆరాధిస్తే ప్రతికూలతలు తొలగి విజయాలు లభిస్తాయో సమగ్రంగా తెలియజేసే పన్నెండురాసుల బంగారుఫలం మీ 'మాసఫలం'.
- **ఈ నెల ప్రశ్న :** నాలుగు దశాబ్దాలుగా స్వాతి సచిత్ర మాసపత్రిక నిర్వహిస్తున్న హాస్య వ్యంగ్య చమత్కారమైన 'ఈ నెల ప్రశ్న' పాఠకుల పాలిట ఓ గోల్డ్ క్వశ్చన్.
- **అనుబంధ నవల :** స్వాతి పాఠకులకు అత్యంత ప్రియమైనది జీవిత బంధమంత మధురమైనది నాలుగు దశాబ్దాలుగా స్వాతితోపాటు, నెలనెలా అందిస్తున్న 'అనుబంధ నవల'. స్వాతి కొని చదివేవారింట ఓ మినీ గ్రంథాలయం ఈ 'అనుబంధ నవలా ప్రక్రియ'.

ఇంకా ప్రతి పేజీలోనూ ఇచ్చే సూక్తులతోపాటు పాఠకుల మెదడుకు పదునుపెట్టి మేధోవివేకాన్ని కలిగించే అక్షరకేళి,సాహిత్యపర్వం,కుడి ఎడమైతే, చెప్పుకోండి చూద్దాం, చెప్పగలవా! క్విజ్‌లు, మరియూ కడుపుబ్బ నవ్విస్తూనే మిమ్మల్ని ఆలోచింపజేసే కార్టూన్లు, చిట్‌చాట్ కబుర్లు, వింతలు విడ్డూరాలు, విజ్ఞాన, వినోద, వికాస విశేషాల సమాహారం స్వాతి సచిత్ర మాసపత్రిక.

## చదివేది చదివించేది చదవాలని అనిపించేది

THE LARGEST CIRCULATED TELUGU ILLUSTRATED MONTHLY